JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 322 11 శనివారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5




# విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే రేవంత్ రెడ్డి కి కేసీఆర్ గతే

జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని . ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని వామపక్ష విద్యార్థి సంఘాలు (ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఏఐడిఎస్ఓ, పిడిఎస్‌యు, ఏఐఎఫ్‌డిఎస్,ఏఐఎస్‌బి) కరీంనగర్ జిల్లా కమిటీలు విమర్శించాయి. తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నేడు నిర్వహించిన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ విజయవంతం



కాగా,తెలంగాణ చౌక్ నుండి బైక్ ర్యాలీతో ప్రభుత్వ విద్యాసంస్థలను బంద్ లో భాగస్వామ్యం చేసేందుకు వెళ్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐఎస్బి, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులను పోలీసుల అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తరలించారు.


ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలను బందులో భాగస్వామ్యం చేయకుండా రేవంత్ రెడ్డి పోలీసులతో అణిచివేసే ప్రయత్నం చేసిన అనేకచోట్ల బందులో భాగస్వామ్యం చేశామని, నియంతల రేవంత్ రెడ్డి హోంశాఖ తన వద్ద పెట్టుకుని, విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని చూస్తే కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డి పడుతుందని,రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల



చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఈ బంద్ ద్వారా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,పీడీఎస్యు జిల్లా కార్యదర్శి రామప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్,పిడిఎస్యు జిల్లా కార్యదర్శి అంగడి కుమార్, ఏఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ఏఐఎస్బి రాష్ట ఉపాధ్యక్షుడు అతీకము రాజశేఖర్, వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మామిడిపల్లి హేమంత్, నునవాత్ శ్రీనివాస్ నాయక్,రోహిత్ ,సురేష్,నరేష్ , అస్లాం తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నగేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



వాసుదేవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**జనసైన్యం సిటి**

రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు .

జమ్మికుంట మండలం కోరపల్లిలో కరీంనగర్ జిల్లాకోఆపరేటివ్ హమాలి కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జమ్మికుంట మండల అధ్యక్షులు వంగ ఓదేలు అధ్యక్షతన జరిగింది.సమావేశానంతరం ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కో–ఆపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

లారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా కార్మిక శాఖ ప్రభుత్వ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన రాష్ట్ర మహాసభలో కోఆపరేటివ్ హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈనెల 12వ తేదీన కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభ జరగనున్నాయని దీనికి కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు .సెప్టెంబర్ లో కరీంనగర్ నగరం లో సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో జిల్లాలోని హామాలి కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోరపెల్లి యువ చైతన్య తాపీ సంఘం గౌరవ అధ్యక్షులు శంకర్, అధ్యక్షులు కనకం కుమార్ ఉపాధ్యక్షులు బోయిని సమ్మయ్య,

టీ నర్సింగరావు సలహాదారులు ఇల్లందుల చందు, బోయిని అంకుస్,లి పోచయ్య లతోపాటు దాదాపు 20 మంది కార్యకర్తలు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ ఆధ్వర్యంలో ఏఐటీయుసీలో చేరారు.ఈ సమావేశంలో కోపరేటివ్ హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మచనపల్లి శ్రీనివాస్, యుగేందర్, గిరవేణి రాజు,తిక్క శ్రీధర్, గేల రాములు కే తిరుపతి, బండారి స్వామి బీర్ల నరేష్, పి రాజయ్య, పి. ఈరన్న, ఎల్ సుమన్,పిల్లి రాజు, పి ఐలయ్య, కిరణ్, బి.రాజు కార్మికులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

**జనసైన్యం సిటి**



విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం విజయవంతం అయ్యిందని విద్యార్థి సంఘ నాయకులు కొలుగూరి సూర్యకిరణ్, రామారపు వెంకటేశ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పై కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని రాష్ట్రంలో విద్యారంగం అధ్వానంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికలలో లెక్కలేనన్ని హామీలు ఇచ్చిందని కానీ వాటిని నెరవేర్చడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయవలసిన ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4000 క్లస్టర్ స్కూల్స్ గా విలీనం చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు సుమారు 7000 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను మెగా డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాకు పూర్తిస్థాయి జిల్లా విద్యాధికారులను నియమించాలని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు తక్షణమే న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు రాంపల్లి రోహిత్ రాహుల్ సాయి తేజ సందీప్ నవీన్ బన్నీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరం విజయవంతం

**జనసైన్యం సిటి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి నేత్ర శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టే కార్యక్రమనికి. ప్రజలు భారీగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగింది మొత్తం 43నుంచి 50మంది నీ నేత్ర వైద్యులు పరీక్షలు చేసి వారిని రేకుర్తి లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ బస్ లో తీసుకెళ్లి వారికి ఉచితంగా ఒక్క రూపాయి లేకుండా కంటి ఆపరేషన్ చేసి వారికి మళ్ళీ వారి వారి గ్రామాల్లో దింపడం జరుగుతుంది అని లయన్స్ క్లబ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ అధ్యక్షుడు రోండ్ల ప్రభాకర్ రెడ్డి తో పాటు టెక్నీషియన్ ప్రభాకర్ గ్రామ ఉప సర్పంచ్ కోదాని మహేశ్ లు మాట్లాడుతూ అన్నారు...మరియు లయన్స్ క్లబ్ టెక్నీషియన్ ప్రభాకర్ సభ్యులు మరియు రేకుర్తి హాస్పిటల్ చేయడం గ్రామ సర్పంచ్ కథా మల్లేశం మరియు వారి పాలక మండలి సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు ఈకార్యక్రమంలో రేపాక తల్లలపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్‌లో ఆచార్య నిరంతర ప్రశిక్షణ వర్గం ప్రారంభం



**జనసైన్యం సిటి**

శ్రీ సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ విభాగ్ స్థాయి ప్రాథమిక మరియు శిశు వాటిక ఆచార్యుల కోసం రెండు రోజుల నిరంతర ప్రశిక్షణా వర్గ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ విభాగ్ అధ్యక్షులు ముక్కాల సీతారాములు, కార్యదర్శి మెచినేని దేవేందర్ రావు, శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, విభాగ్ ఉపాధ్యక్షులు కోట లక్ష్మారెడ్డి, పాఠశాల సంయుక్త కార్యదర్శి కొత్తూరు ముకుందం, జగిత్యాల జిల్లా సహ కార్యదర్శి బాజోజు శ్రీనివాస్ పాల్గొని ఆచార్యులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడంలో ఆచార్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, ప్రతి ఆచార్యుడు సమాజ నిర్మాణంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ శిక్షణా వర్గలో బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల మనోవిజ్ఞానం, విలువల ఆధారిత విద్య, కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించబడింది.కార్యక్రమంలో విభాగ్ పాఠశాల ప్రధానాచార్యులు, 160 మంది ఆచార్యులు, విద్యాపీఠం బాధ్యులు పాల్గొన్నారు అని నిర్వాహక పాఠశాల ప్రధానోద్యాయులు మోర రణధీర్ తెలిపారు.



## జాతీయ స్థాయిలో ఇండియన్ ఎకనామిక్స్ ఈసీ మెంబర్‌గా నియమితులైన డా. శ్రీవాణికి ఘన సన్మానం



**జనసైన్యం సిటి**

శాతవాహన యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ హెచ్ఓడీ, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీవాణి మేడం జాతీయ స్థాయిలో ఇండియన్ ఎకనామిక్స్ ఈసీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకులు, తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు పీహెచ్‌డీ స్కాలర్లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.శాతవాహన యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్‌లో విశేష సేవలు అందిస్తూ విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్న డాక్టర్ శ్రీవాణి మేడం గారి ఈ నియామకం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. మేడం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, విద్యా రంగంలో మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, శాతవాహన యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తున్న డాక్టర్ శ్రీవాణి మేడం గారికి యూనివర్సిటీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. ఆమె శిష్యులుగా, ఆమె మార్గదర్శకత్వంలో విశ్వవిద్యాలయంలో కొనసాగడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, ఆమె అంకితభావం, నాయకత్వం మరియు సేవా దృక్పథం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ చెన్నమల్ల చైతన్య, తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ జి. లక్ష్మీనారాయణ, డాక్టర్ పావని, డాక్టర్ జి.డి. రమేష్, స్వరాజ్యం మేడం, జేఏసీ నాయకులు, పీహెచ్‌డీ స్కాలర్లు బోడకుంట రమేష్, దీపిక, విద్యార్థులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.లు, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల మనోవిజ్ఞానం, విలువల ఆధారిత విద్య, కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించబడింది.కార్యక్రమంలో విభాగ్ పాఠశాల ప్రధానాచార్యులు, 160 మంది ఆచార్యులు, విద్యాపీఠం బాధ్యులు పాల్గొన్నారు అని నిర్వాహక పాఠశాల ప్రధానోద్యాయులు మోర రణధీర్ తెలిపారు.

# మానవ వనరులు నైపుణ్య నిధులు కావాలి

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

(11 జూలై "ప్రపంచ లేదా అంతర్జాతీయ జనాభా దినోత్సవం" సందర్భంగా)



నేడు ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్లు లేదా 820 కోట్లు చేరింది. 1800ల్లో ప్రపంచ జనాభా 1 బిలియన్ ఉండగా, 1987లో 5 బిలియన్ల మార్కు దాటడం, 2011లో 7 బిలియన్లు చేరడం చూసాం. 2026లో ప్రపంచ జనాభా 8.3 బిలియన్లకు చేరడం, 2030 నాటికి 8.5 బిలియన్లకు పెరగడం, 2050 నాటికి 9.7 బిలియన్లు కావచ్చని అంచనా వేస్తున్నారు. 2050 నాటికి ప్రపంచ జనాభాలో 66 శాతం వరకు పట్టణ జనాభా మాత్రమే ఉండవచ్చు. నేడు భారత జనాభా 1.464 బిలియన్లు లేదా 146.4 కోట్లు చేరి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో వరుసగా భారత్ (146.4 కోట్లు), చైనా(141.6 కోట్లు), అమెరికా(34.7 కోట్లు), ఇండోనేషియా(28.6 కోట్లు), పాకిస్థాన్(25.5 కోట్లు), నైజీరియా(23.8 కోట్లు), బ్రెజిల్(21.3 కోట్లు), బంగ్లాదేశ్(17.6 కోట్లు), రష్యా(14.4 కోట్లు), ఇథియోపియా(13.6 కోట్లు) అను దేశాలు ఉన్నాయి. అత్యధిక జనసాంద్రత కలిగిన దేశాల జాబితాలో మకావ్, మొనాకో, సింగపూర్, హాంకాంగ్ లాంటి దేశాలు ఉన్నాయి. 2025 జనాభా గణాంకాల ప్రకారం, భారత్‌లో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాల జాబితాలో యూపీ(24 కోట్లు), మహారాష్ట్ర(12.9 కోట్లు), బీహార్(12.7 కోట్లు), పశ్చిమ బెంగాల్(10 కోట్లు), ఎంపీ(8.7 కోట్లు),తమిళనాడు(8.2 కోట్లు), రాజస్థాన్(8.0 కోట్లు), కర్నాటక (7.3 కోట్లు), గుజరాత్(7.1 కోట్లు), ఏపీ(6.0 కోట్లు) లాంటి రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయి. రాష్ట్రాల జాబితాలో 3.85 కోట్ల జనాభాతో 12వ స్థానంలో తెలంగాణ నిలిచింది. తెలంగాణలోని 33 జిల్లాల్లో హైదరాబాద్? జిల్లా 39 లక్షలతో, ఏపీలోని 26 జిల్లాల్లో తూర్పు గోదావరి జిల్లా 51 లక్షలతో ముందు ఉన్నాయి.

**ప్రపంచ జనాభా దినం-2026 ఇతివృత్తం:**

11 జూలై 1987 రోజున ప్రపంచ జనాభా 500 కోట్ల లేదా 5 బిలియన్ల మార్కు చేరడానికి (ఐదు బిలియన్ల దినం లేదా ఫైవ్ బిలియన్ డే) గుర్తుగా ప్రతి ఏట 11 జూలై రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ లేదా అంతర్జాతీయ జనాభా దినోత్సవం" జరుపుకోవాలని 1990లో ఐరాస సర్వసభ్య సమావేశం తీర్మానించారు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న పలు సవాళ్లు, అవకాశాలను చర్చించడం, జనాభా పట్ల కనీస అవగాహన కల్పించడం, జనాభా ఒక మానవ వనరుగా తీర్చిదిద్దుకోవడం, సుస్థిరాభివృద్ధికి బాటలు వేయడం, ప్రజారోగ్యం పట్ల చర్యలు తీసుకోవడం, మానవాళి శ్రేయస్సుకు దోహదపడడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. ప్రపంచ జనాభా దినోత్సవం -2026 ఇతివృత్తంగా "యువత ఆశలు, ఆకాంక్షలు సాకారం చేయడం - నేడు మరియు భవిష్యత్తు కోసం" అనబడే అంశాన్ని తీసుకొని యువశక్తి ప్రాధాన్యాన్ని గుర్తించడం, పునరుత్పత్తి హక్కులను కల్పించడం, లింగ సమానత్వ సాధన, మాతాశిశు ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ యువతను శక్తివంతులుగా/నైపుణ్య విద్య కలిగిన వారుగా మార్చడం లాంటి విషయాలను అవగాహన పరచడం జరుగుతుంది.

**ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలు:**

జనాభా పెరుగుదలతో సుస్థిరాభివృద్ధి సాధించడం, వనరుల నిర్వహణ, జనాభా పెరుగుదలను నియంత్రించడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. ప్రభుత్వాలు, పౌర సమాజం చేయిచేయి కలిపి నాణ్యమైన నైపుణ్యతతో కూడిన విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగాల కల్పన, కుటుంబ నియంత్రణ లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు రచించి, అమలుకు పూనుకోవాలి. ఆర్థిక అస్థిరత, వాతావరణ ప్రతికూల మార్పులు, జనాభా మార్పులను అధ్యయనం చేసుకుంటూ జనాభాను ఒక సంపదగా భావిస్తూ అడుగులు ముందుకు వేయాలి. అధిక యువ జనాభా ఉండడంతో యువతకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి సుస్థిరాభివృద్ధికి పునాదులు వేసే అవకాశాలను ఇవ్వాలి. ప్రపంచ జనాభా దినం వేదికగా విద్యాలయాల్లో జనాభాకు సంబంధించిన పోటీలను నిర్వహించడం, ఉపన్యాసాలు, చర్చలు, సెమినార్లు, సాంస్కృతిక ప్రదర్శనలు, వైద్య శిబిరాలు, యువజన కార్యక్రమాలు, అధిక జనాభా వల్ల ఎదురయ్యే సవాళ్లు, పలు దేశాల మధ్య సమన్వయంతో మేలుచేసే కార్యక్రమాలు నిర్వహించవచ్చు.

ప్రపంచ జనాభా దినం మనకు ఒక హెచ్చరిక కావాలి. మన జనాభా మన శక్తిగా మారాలి. యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలకు కూడా సమాంతరంగా ప్రాధాన్యం ఇవ్వాలి. నైపుణ్యంతో కూడిన విద్యకు ప్రపంచ స్థాయిలో డిమాండ్ ఉన్నది. నైపుణ్యం లేని విద్య వ్యర్థం అని తెలుసుకోవాలి. యువ భారతంగా పిలుస్తున్న భారత్‌కు యువశక్తి ఇంధనం మాత్రమే ప్రగతి చక్రాల పరుగులకు ఊతం ఇవ్వాలి. మన అధిక జనాభా మన భవితకు వరం కావాలి. నైపుణ్య విద్య లేని మన యువ జనాభా ఒక శాపంగా మారుతుంది. యువశక్తి నిర్వీర్యం అయితే దేశాభివృద్ధి కుంటుపడుతుంది. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో యువశక్తి కూడా 60 శాతానికి పైగా ఉన్నది. మనకు మాత్రమే అపూర్వ ఆస్తిగా ఉన్న జనాభా భారతమాత సుస్థిరాభివృద్ధికి రాచబాటలు వేయాలి. జనాభా శాపం కాదని, అది వరం మాత్రమే అని రుజువు చేయాలి. "యువ భారత్ సంపన్న భారత్" అని నినదించాలి.

# కరీంనగర్ జగన్నాథ రథయాత్రను విజయవంతం చేద్దాం

పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమశాఖ మంత్రి



**జనసైన్యం సిటి**

జూలై 16, 2026 రోజు కరీంనగరం పురవీధుల్లో పెద్ద ఎత్తున జరిగే జగన్నాథ రథయాత్రకు భారీఏర్పాట్లు చేసేతున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ రోజు జగన్నాథ రథయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ పూరీలో 16 జూలై రోజు జరిగే రథోత్సవం రోజున మన కరీంనగర్ పట్టణంలో కూడా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కరీంనగర్ పట్టణంలో ఐదవ సారి రథయాత్ర జరగడం, ప్రతి ఏటా భక్తుల ఆదరణ పెరగడం శుభ సూచకమని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక ఉపాధి, పరిశ్రమల శాఖ మంత్రి గడ్డం వివేక్, మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జగన్నాథ రథయాత్ర నిర్వహణ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ జరుగుతున్న ఏర్పాట్ల గూర్చి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్: ఎల్ రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి సంస్కారంతో సమాజాన్ని సంస్కరించు

మనిషికోర్కెలసాధన కొరకు
వ్యూహాలు ప్రతివ్యూహాలు
పన్నుతుంటాడు
ఓ మనిషి కక్షతో కాదు కరుణతో
మేలుకో నిన్ను పడధోయాలని
చూసేశత్రువుకు నీఎదుగుదలే
సమాధానం కావాలి
నిన్ను తొక్కేయాలని చూసే
కుటిల శక్తుల ముందు
నువ్వు నీతి నిజాయితీతో
నిలబడు నిన్ను నిందించే
నోరు నీసంస్కారం చూసి
మూతపడాలి
కుటిల కుట్ర కుతంత్రాల
వ్యూహాలను చేధిస్తూ
నీవు ప్రచండ బానుడివై
ఉదయించాలి
నీ పతనాన్ని కోరుకున్న
క్రూర శక్తుల ఆటకట్టించాలి
సమరశంఖాన్ని పూరించి
ప్రళయకాల అగ్నివై రగులు
వెన్నుపోటు పొడిచే వారికి
నీ ప్రగతిని అడ్డుకునే శత్రు
మూకలకు కత్తితో కాదు
నీకరుణతో గెలువు
పగతో కాదునీప్రతిభతో నిలువు
నిన్ను ద్వేషించే వాడు సైతం
లోలోన నీలా బ్రతకాలని
ఆరాటపడాలి
నిందలకు వెరువకు విమర్శలకు
కుంగకు విజయాల కోటను
నిర్మించు స్ఫూర్తి శిఖరమై నిలువు
నిన్ను ముంచాలని చూసిన
అలలపై ధైర్యంగా రారాజులా
ప్రయాణించు
నీఅడుగుల చప్పుడు
మృత్యు ఘోషై ప్రతిధ్వనించాలి
కుట్రల కారు చీకట్లను చీల్చే
వజ్రాయుధమై కీర్తి శిఖరాగ్రన
నీవిజయకేతనం ఎగరాలి
సవాళ్లు రణ రంగంలో
నిన్ను ముంచాలని చూస్తే
నువ్వు రౌద్రకార ఉప్పెనవై
వారిని ముంచెత్తు
నిందల రాళ్లను పునాదిగా
మార్చుకుంటూ నీసంకల్ప
భలంతో కీర్తి శిఖరాలపై
నీజెండా ఎగరేయాలి
కత్తినిపట్టిన వాడు వీరుడు కాలేదు
పగతో రగిలే వాడు విజేత కాలేదు
కత్తితో కాదు నీ కర్తవ్య దీక్షతో
గెలువు పగతో కాదు నీ ప్రచండ
విక్రమంతో నిలువు
నిన్ను ద్వేషించే శత్రువు సైతం
నీ తేజస్సు చూసి భయంతో
సాగిలపడి శరణు వేడాలి
నీ పతనమే పరమావధిగా బ్రతికే
వారికి నీ నిరంతర ఎదుగుదలే
నిత్య నరకం కావాలి
శత్రువుల ముందు శిఖరమై
గంభీరంగా నిలబడు
నువ్వు జీవించే ఉజ్వలమైన
ప్రతిక్షణం శత్రువుల పాలిట
శాశ్వత శాసనం కావాలి
నిన్నుద్వేషించే వాడు
నీనీడనచేరి తలవంచి
నిస్సహాయుడై శరణువేడాలి
అసూయతో రగిలిపోయే శత్రువుల
ముందు నీ నిశ్శబ్ద సంస్కారమే
సమాధానం కావాలి
నువ్వు సమాజ ప్రగతికి
పురోగతికి వారధి కావాలి
ఆపదలో ఉన్నవారికి సహాయ
హస్తం అందించే పరోపకారమే
నీ జీవనశైలి కావాలి
నీ ఎదుగుదలను చూసి పగవారు
సైతం పశ్చాత్తాప పడాలి
నువ్వు చూపిన మానవత్వం
వెలుగులో క్రూరత్వం కుటిలత్వం
కుతంత్రాలు కూలిపోవాలి
ఆదరణ ఆత్మీయత అవగాహన
సమత మమత మానవీయతతో
సమాజ సంస్కరణ మహోద్యమ
యజ్ఞంలో పౌరులు భాగస్వాములై
భావిభారత భాగ్యోదయానికి
బాటవేయాలి
ఓ మనిషి? శత్రువును
సైతం మిత్రుడిగా మార్చేలా
ఒక గొప్ప సంస్కారశీలివై
నువ్వు జీవించి చూపించు
ఆయుధంతో లొంగదీసుకుంటే
శత్రువు తాత్కాలికంగా
మాత్రమే లొంగుగుతాడు
కానీ నీసంస్కారం క్షమాగుణం
నిరుపమానమైన మానవత్వంతో
లొంగదీసుకునే శత్రువు శాశ్వతంగా
మారిపోతాడు.
పగకు ప్రతీకారం పగ కాదు.
శత్రువు కూడా పశ్చాత్తాపడేలా
జీవించడమే నిజమైన
మానవ విజయం
ఓపిక సహనంతో
విద్వేషాల అగ్నికీలలు
అంతం చేద్దాం
హింసా రహిత సమాజ
నిర్మాణానికి ఉద్యమిద్దాం.



నేదునూరి కనకయ్య

# కరీంనగర్‌కు ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ ప్రశంసలు



**జనసైన్యం సిటి**

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కరీంనగర్‌కు ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ మంత్రి శ్రీ స్వతంత్ర దేవ్ సింగ్‌ప్రశంసలు

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు కు అభినందనలు.

వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఈరోజు కరీంనగర్ నగరానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర జల శక్తి శాఖ క్యాబినెట్ మంత్రి శ్రీ స్వతంత్ర దేవ్ సింగ్ గారిని నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ శ్రీ యాదగిరి సునీల్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి గారు, మేయర్, డిప్యూటీ మేయర్ మధ్య ఆత్మీయ సమావేశం జరిగింది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలు, స్థానిక సంస్థల పాత్ర, మౌలిక వసతుల విస్తరణ, తాగునీటి నిర్వహణ, స్మార్ట్ సిటీ భావన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పట్టణాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల బాధ్యత వంటి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మంత్రి శ్రీ స్వతంత్ర దేవ్ సింగ్ మాట్లాడుతూ, కరీంనగర్ నగరం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. ప్రణాళికాబద్ధమైన నగరాభివృద్ధి, ఆధునిక మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం. దేశంలోని అభివృద్ధి చెందుతున్న పోటీ నగరాల సరసన నిలిచే సామర్థ్యం కరీంనగర్‌కు ఉంది. నగర అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు చూపుతున్న నిబద్ధత అభినందనీయం. భవిష్యత్తులో కరీంనగర్ మరింత ఆదర్శ నగరంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు.

నగరంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి వ్యక్తం చేసిన మంత్రి గారు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న విధానాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ు కరీంనగర్ నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఆధునిక రహదారులు, వరద నివారణ ప్రాజెక్టులు, స్మార్ట్ మౌలిక వసతులు, మల్టీ లెవల్ ట్రాఫిక్ పరిష్కారాలు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థలు, పర్యావరణ హిత కార్యక్రమాలు, ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించే దిశగా నగరంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కరీంనగర్‌ను రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఆదర్శవంతమైన, పోటీ సామర్థ్యం కలిగిన అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రజలకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన వాతావరణం, ఆధునిక రవాణా వ్యవస్థ, సమర్థవంతమైన పౌర సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. దేశంలోని ప్రముఖ నాయకులు కరీంనగర్ అభివృద్ధిని అభినందించడం నగర ప్రజలందరికీ గర్వకారణం అని అన్నారు. మంత్రి శ్రీ స్వతంత్ర దేవ్ సింగ్ గారు కరీంనగర్ ప్రజలు చూపిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏపీపీ చంద్ర, బిజెపి నాయకులు భారీ జితేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది



**జనసైన్యం సిటి**

కాంగ్రెస్ సర్కార్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని, ఆచరణ సాధ్యం కానీ 6 గ్యారంటీలు,420 హామీలతో ప్రజానీకాన్ని దగా చేసిన ఆ పార్టీనీ గద్దె దించే వరకు పోరాటం ఆపేది లేదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ ఇంచార్జి శాంతి కుమార్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా బిజెపి విస్తృత సాయి సమావేశం శుక్రవారం రోజున గంగాధర మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ముఖ్య అతిథి శాంతి కుమార్ లు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే కరీంనగర్ దిశా దశ మారిందని , ముఖచిత్రం మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. అదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాకు అందిస్తున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'ఆరు గ్యారంటీలు' అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీజేపీ ఆరోపించింది. 420 హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ నీ'420 పార్టీగా అభివర్ణించింది. రుణమాఫీలో స్పష్టత లేకపోవడం, రైతు భరోసా జాప్యం, నిరుద్యోగ భృతిని విస్మరించడం, మహిళలకు ఇచ్చిన హామీలపై మాట తప్పడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లాలో ఇసుకమాఫియారాజ్యమేలుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రోద్బలంతోనే సామాన్యుడికి ఇసుక అందకుండా దోపిడీ జరుగుతోందని మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితుల దృశ్య తాగు,నీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆయా డిక్లరేషన్లను అటకెక్కించిందని ఘాటుగా విమర్శించారు. ఎస్టి, ఎస్సీ బీసీ సామాజిక వర్గాల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు.

బి.ఆర్.ఎస్ - కాంగ్రెస్ దొందూ దొందేనని ,గత బి.ఆర్.ఎస్ పాలన మాదిరే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తోందని, ఈ రెండు పార్టీల తీరు ఒక్కటేనని



తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి మద్దతు: ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన , అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్టను పెంచిన విధానాన్ని సమావేశం కొనియాడింది. కరీంనగర్ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషి,ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ,ముఖ్యంగా జగిత్యాల-కరీంనగర్, కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారులు, సి ఆర్ ఎఫ్ ఫండ్స్ వినియోగం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ , అర్బన్ డెవలప్మెంట్ ఫండ్ ,గ్రామాల్లో ఈజీఎస్ నిధుల ద్వారా మారుతున్న జిల్లా ముఖచిత్రంపై హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, అదే సమయంలో కేంద్ర పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో జిల్లాను ముందుంచేందుకు కృషి చేస్తామని కరీంనగర్ జిల్లా బీజేపీ శాఖ స్పష్టం చేసింది. బిజెపి జిల్లా శాఖ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, రాష్ట్ర అధికార ప్రతినిధి , డిప్యూటీ మేయర్ సునీల్ రావు బలపరిచి మాట్లాడారు.. అనంతరం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వ్యవసాయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇట్టి తీర్మానాన్ని మేయర్ కోలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ బలపరచి. మాట్లాడారు. మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కరీంనగర్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో కేంద్ర ప్రభుత్వం నిధులు తోనే జరుగుతుందన్నారు. కింది స్థాయిలోనాయకులు కార్యకర్తలు అందరం కష్టపడి పని చేయాలని , రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ , కార్పొరేటర్ వాసాల రమేష్ , రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , లతో పాటు అపేక్షిత రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు , వివిధ మోర్చా బాధ్యులు పాల్గొన్నారు.

# చిట్ ఫండ్ రికవరీ టీంల బెదిరింపులకు భయపడవద్దు

## అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ.



**జనసైన్యం సిటి**

చిట్ ఫండ్ కంపెనీల రికవరీ పేరుతో సభ్యులను, ష్యూరిటీలను చట్టవిరుద్ధంగా వేధించడం, సరైన నోటీసులు ఇవ్వకుండా ఎగ్జిక్యూషన్ పిటిషన్ (EP) ఆదేశాలు, జీతాల అటాచ్‌మెంట్, చరాస్తుల అటాచ్‌మెంట్ వారెంట్లు పొందుతున్నారనే ఆరోపణలపై డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్ ు స్టాంప్స్ శాఖ, కరీంనగర్ వారికి ఫిర్యాదు చేసినట్లు అడ్వకేట్, మాజీ కార్పొరేటర్ ఎ.వి. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కపిల్ చిట్ ఫండ్స్, మార్గదర్శి చిట్ ఫండ్స్‌తో పాటు ఇతర చిట్ ఫండ్ కంపెనీలకు సంబంధించిన కొన్ని ఎగ్జిక్యూషన్ కేసుల్లో సభ్యులు, ష్యూరిటీలకు చట్టం ప్రకారం సరైన నోటీసులు అందించకుండా కోర్టు ఆదేశాలు పొందుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించి, నోటీసుల సర్వీస్‌కు సంబంధించిన RPAD అక్నాలెడ్జ్‌మెంట్లు, ప్రాసెస్ సర్వర్ నివేదికలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించి, ఎక్కడైనా విధానపరమైన అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. నోటీసులు సక్రమంగా అందించకుండా ఎవరిపైనా బలవంతపు చర్యలు తీసుకోవడం సహజ న్యాయ సూత్రాలకు, భారత రాజ్యాంగం కల్పించిన న్యాయ హక్కులకు విరుద్ధమని ఆయన అన్నారు. ప్రతి సభ్యుడికి, ష్యూరిటీకి తన వాదనను కోర్టు ముందు వినిపించే అవకాశం కల్పించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. చిట్ ఫండ్ సభ్యులు, ష్యూరిటీలు రికవరీ టీంల బెదిరింపులకు భయపడకుండా చట్టబద్ధంగా తమ హక్కులను వినియోగించుకోవాలని ఎ.వి. రమణ సూచించారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా బెదిరించినా, వేధించినా లేదా నోటీసులు ఇవ్వకుండా బలవంతపు చర్యలకు పాల్పడినా వెంటనే సంబంధిత అధికారులను ఆశ్రయించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. చిట్ ఫండ్ కంపెనీల అక్రమాలు, రికవరీ టీంల వేధింపుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సభ్యులు, ష్యూరిటీలు ధైర్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. అలాంటి బాధితులకు న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వారి హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించే వారిపై సంబంధిత అధికారుల ద్వారా చట్టప్రకారం చర్యలు తీసుకునేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు








మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

# సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పిన "అల్ఫోర్స్" జూనియర్ కళాశాలల "విభావరీ"

**జనసైన్యం సిటి**

విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, నిరంతరం కృషి చేయడం ద్వారా లక్ష్యాలను సాధించగలుగుతారని మరియు తల్లిదండ్రులకు ఖ్యాతిని తీసుకురాగలరని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కరీంనగర్ లోని శుభం గార్డెన్స్ లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల "విభావరి" పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఆరంభం నాటి నుండి అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నదని మరియు విద్యార్థులను ఉత్తమమైన స్థానాలలో స్థిరపరుస్తున్నదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా కష్టపడాలని మరియు విజయాలను సాధించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అత్యధిక సీట్లు సాధించినదని హర్షం వ్యక్తం చేశారు. 2025 26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులకు ఘన సత్కారం చేశారు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను సమీక్షించుకోవాలని తద్వారా పట్టు సాధించగలుగుతారని వారు చెప్పారు.ఏ సమయంలో ఏ పరీక్షనైనా చాలా సులభం ఎదుర్కోవచ్చుని మరియు విజయాలను నమోదు చేసి ఉత్తమమైన స్థానాలను కైవసం చేసుకోగలుగుతారని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రణాళికలను రూపొందిస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు అధిక అత్యుత్తమ ఫలితాలను నమోదు చేస్తూ చారిధ్యాత్మక అడుగులు అడుగులు వేస్తున్నదని మరియు అద్భుతమైన చరిత్రను నమోదు చేస్తున్నదని హర్షం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులను వారి యొక్క అమూల్యమైనటువంటి సహాయ సహకారాలను అందిస్తూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను అగ్రగామిగా నిలపాలని కోరారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింపచేసాయి. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





















## జూలై 24 నాటికి 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

### భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్ పవన్ కుమార్ శర్మ




**జనసైన్యం సిటి**

ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా జూలై 24 నాటికి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారి డాక్టర్. పవన్ కుమార్ శర్మ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని ఆయన సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొనగా కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ ఆర్డీవో జల కుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ,,రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 22 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే డిజిటలైజ్ అయ్యాయని తెలిపారు. ఇప్పటికే గడువులో సగం సమయం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన 14 రోజుల్లోనే డిజిటలైజేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి రోజూ కనీసం 8 శాతం చొప్పున డిజిటలైజేషన్ జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి చాలా తక్కువగా ఉందని పేర్కొంటూ, ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట వాలంటీర్ల సహకారం వినియోగించుకోవాలని సూచించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని తిరిగి ఓటర్ల నుంచి సేకరించి డిజిటలైజ్ చేయడం అధికారుల బాధ్యతేనని తెలిపారు. అనేక మంది బీఎల్‌వోలు ఇప్పటి వరకు ఒక్క ఫారాన్ని కూడా డిజిటలైజ్ చేయలేదని, అలాంటి బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి వారి పనితీరును మెరుగుపర్చాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి ఇతర కార్యక్రమాల కంటే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి రోజు యాదృచ్ఛికంగా ఐదుగురు బీఎల్‌వోలకు ఫోన్ చేసి వారి పురోగతిని తెలుసుకోవాలని, దీంతో పనిలో వేగం పెరుగుతుందని అన్నారు.పనితీరు బలహీనంగా ఉన్న బీఎల్‌వోలకు ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, వాలంటీర్ల ద్వారా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా చేపట్టాలని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.కొన్ని జిల్లాలు ఎస్ఐఆర్ కార్యక్రమంలో మంచి పురోగతి సాధిస్తున్నాయని అభినందించారు. ఇదే స్ఫూర్తితో అన్ని జిల్లాలు లక్ష్య సాధనలో ముందుండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 99.6 శాతం మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 21.94 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా మూడు వేలకుపైగా ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ శాతం తక్కువగా నమోదవుతోందని పేర్కొన్న ఆయన, తదుపరి సమీక్ష నాటికి ప్రతి జిల్లా కనీసం 50 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌వోల వారీగా సమీక్షలు నిర్వహించాలని, ఎన్నికల నమోదు అధికారులు సూపర్‌వైజర్లు, బీఎల్‌వోల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిజిటలైజేషన్‌లో వెనుకబడిన బీఎల్‌వోలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బంది సహకారం అందించి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.




# క్యాన్సర్ : ప్రపంచవ్యాప్తంగా అధిక మరణాలకు కారణమైన వ్యాధి

**ఆచార్య : మధుసూధన్ రెడ్డి బుర్ర**

(08 జూలై 2026న విడుదలైన "W H O గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ క్యాన్సర్ - 2026" ఆధారంగా)



క్యాన్సర్ అనేది మనలో దాదాపు అందరినీ ప్రభావితం చేసే ఒక అత్యంత వ్యక్తిగతమైన వ్యాధి. క్యాన్సర్ అనేది శరీరంలోని ఏ భాగానికైనా సోకగల అనేక రకాలైన వ్యాధులకు సంబంధించిన ఒక జన్యుపరమైన వ్యాధి. క్యాన్సర్ యొక్క ముఖ్య లక్షణం ఏమిటంటే, అసాధారణ కణాలు వేగంగా, అదుపు తప్పి ఏర్పడటం. ఇవి వాటి సాధారణ పరిధులను దాటి పెరిగి, ఆ తర్వాత శరీరంలోని ప్రక్క భాగాలపై దాడి చేసి ఇతర అవయవాలకు వ్యాపిస్తాయి. క్యాన్సర్ వల్ల సంభవించే మరణాలకు ఇదే ప్రధాన కారణం. సాధారణ కణాలు బహుళ-దశల ప్రక్రియలో కణితి కణాలుగా మారడం వల్ల క్యాన్సర్ వస్తుంది. జన్యుపరమైన కారకాలతో పాటు భౌతిక, రసాయన, జీవ సంబంధమైన క్యాన్సర్ కారకాల వంటి బాహ్య కారకాల మధ్య పరస్పర చర్య ఫలితంగా ఈ మార్పులు సంభవిస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ), తన క్యాన్సర్ పరిశోధనా సంస్థ అయిన "ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (×ూా=జ)" ద్వారా, ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు/మరణాలపై "గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ క్యాన్సర్ 2026: ది ఫ్యూచర్ వి చూజ్ టుగెదర్" అనే నివేదికను 08 జూలై 2026న విడుదల చేసింది.

**క్యాన్సర్ - అధిక మరణాలకు కారణమైన వ్యాధి :**

ప్రపంచవ్యాప్తంగా అధిక మరణాలకు క్యాన్సర్ ఒక ప్రధాన కారణం. అంచనాల ప్రకారం ప్రతి ఏటా 20.6 మిలియన్ల కొత్త కేసులు, 2024 నాటికి దాదాపు 10 మిలియన్ల కేసులు నమోదయ్యాయి. ప్రతి ఆరు మరణాలలో దాదాపు ఒకదానికి క్యాన్సర్ కారణం. గుండె సంబంధిత వ్యాధుల తర్వాత ప్రపంచవ్యాప్తంగా అధిక మరణాలకు ఇది రెండవ ప్రధాన కారణం. 2050 నాటికి వార్షిక క్యాన్సర్ కేసులు దాదాపు 35 మిలియన్లకు పెరుగుతాయని అంచనా. అత్యంత సాధారణ క్యాన్సర్ కేసుల్లో ఊపిరితిత్తుల (2.5 మిలియన్ల కేసులు), రొమ్ము (2.4 మిలియన్లు), పెద్దప్రేగు మరియు పురీషనాళం (2.0 మిలియన్లు), ప్రోస్టేట్ (1.5 మిలియన్లు), చర్మం (1.1 మిలియన్లు), కడుపు (1.0 మిలియన్ కేసులు) రకాలు వస్తాయి. 2024లో క్యాన్సర్ మరణాలకు అత్యంత సాధారణ కారణాలుగా 1.86 మిలియన్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, 9.18 లక్షల పెద్దప్రేగు మరియు పురీషనాళం, 7.32 లక్షల ఊపిరితిత్తుల క్యాన్సర్, 6.94 లక్షల రొమ్ము క్యాన్సర్, 6.42 లక్షల క్యాన్సర్ మరణాలు నమోదయ్యాయి. 0-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో పాటు కౌమారదశలో ఉన్నవారి మరణాలకు కూడా ఒక ప్రధాన కారణంగా క్యాన్సర్ నిలుస్తున్నది. వీరిలో సుమారు 4 లక్షల మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అధిక ఆదాయ దేశాలలో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయిన 5 సంవత్సరాలకు పైగా దాదాపు 87 శాతం మంది మహిళలు జీవించి ఉండగా, తక్కువ ఆదాయ దేశాలలో కేవలం 42 శాతం మంది మాత్రమే జీవించి ఉన్నారు.

**క్యాన్సర్ వ్యాధికి ప్రధాన కారణాలు, నివారణ చర్యలు :**

దాదాపు పావు వంతు క్యాన్సర్ మరణాలు పొగాకు వాడకం, మద్యపానం, అధిక బాడీ మాస్ ఇండెక్స్ (BMI), పండ్లు - కూరగాయల తక్కువ వినియోగం, శారీరక శ్రమ లేకపోవడం, వాయు కాలుష్యం (ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఒక ప్రమాద కారకం) కారణంగా సంభవిస్తున్నాయి. హ్యూమన్ పాపిల్లోమా వైరస్, హెపటైటిస్ వంటి క్యాన్సర్ కారక ఇన్ఫెక్షన్లు దాదాపు 30 శాతం క్యాన్సర్ కేసులకు కారణమవుతున్నాయి. చాలా క్యాన్సర్‌లను ముందుగా గుర్తించి, సమర్థవంతంగా చికిత్స చేస్తే నయం చేయవచ్చు. ప్రమాద కారకాలను నివారించడం, ముందుగా గుర్తించడంతో పాటు సరైన చికిత్స ద్వారా దాదాపు 38 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చు. నివారణ పద్ధతులలో పొగాకు/మద్యపానం వాడకపోవడం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ, సూర్యుని నుండి వెలువడే ఖఎ కిరణాలను నివారించడం, అయోనైజింగ్ రేడియేషన్‌కు గురికావడాన్ని తగ్గించడం, వాయు కాలుష్యానికి గురికాకుండా ఉండడం వంటివి ఉండవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది కేసులలో దాదాపు నాలుగు నివారించగల ప్రమాద క్యాన్సర్ కారకాలతో ముడిపడి ఉన్నాయి.

**క్యాన్సర్ వ్యాధిలో ప్రాంతీయ వ్యత్యాసాలు:**

క్యాన్సర్ కేసుల్లో ఆసియా అతిపెద్ద వాటాను కలిగి ఉంది. మొత్తం క్యాన్సర్ కేసుల్లో సగానికి పైగా (50.6 శాతం), మరణాల్లో (56.5 శాతం) అతి భారీ భారాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఐరోపా అసమానంగా అధిక భారాన్ని మోస్తోంది, ప్రపంచవ్యాప్త కేసులలో 21 శాతం, మరణాలలో 20 శాతానికి కారణమవుతోంది. దీనికి విరుద్ధంగా, ఆఫ్రికాలోని అనేక దేశాలు, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు తక్కువ వ్యాప్తిని ఎదుర్కొంటున్నాయి, కానీ అసమానంగా అధిక మరణాలను కలిగి ఉన్నాయి. 2010 నుండి పొగాకు వాడకం 27 శాతం తగ్గింది, అందువల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు/మరణాలు కూడా తగ్గాయి. విస్తరిస్తున్న టీకాల కవరేజ్, మెరుగైన నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత కారణంగా ఇన్ఫెక్షన్ సంబంధిత క్యాన్సర్లు కూడా తగ్గుతున్నాయి.

**కుటుంబాలపై క్యాన్సర్ భారం:**

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స చేసినప్పుడు మరణాల రేటు తగ్గుతుంది. పాలియేటివ్ కేర్ అనేది క్యాన్సర్ వల్ల కలిగే లక్షణాలను, బాధలను నయం చేయడానికి కాకుండా, వాటి నుండి ఉపశమనం కలిగించడానికి, అలాగే రోగులు, వారి కుటుంబాల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి చేసే చికిత్స. ఆరోగ్యంపై దాని ప్రభావంతో పాటు, ఒక కుటుంబం ఎదుర్కోగల అత్యంత ఆర్థిక, సామాజిక వినాశకరమైన సవాళ్లలో క్యాన్సర్ ఒకటిగా మిగిలిపోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) సర్వేలో, బాధితులలో కనీసం 45 శాతం మంది ఆర్థిక ఇబ్బందులు, మానసిక సవాళ్లు, సంరక్షకులు అధిక భారం (వీటిలో వేతనం లేని సేవలు మరియు సామాజిక ఒంటరితనం కూడా ఉన్నాయి) అనుభవిస్తున్నారని కూడా తేలింది.

క్యాన్సర్ అనేది కేవలం ఒక వైద్య నిర్ధారణ కాదు - అది ఒక వ్యక్తి జీవితంలోని ప్రతి అంశాన్ని, అలాగే వారి కుటుంబ జీవితాన్ని కూడా తీవ్రంగా, శాశ్వతంగా ప్రభావితం చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నిపుణులు ప్రపంచ సమాజాన్ని "నివారణకు ఎంత విలువ ఇస్తారో, సంరక్షణకు కూడా అంతే విలువ ఇవ్వాలని", ప్రభుత్వాలను నివారణ నుండి నిర్ధారణ, చికిత్స వరకు క్యాన్సర్ సేవలకు నిధులు సమకూర్చాలని ఐరాస- డబ్ల్యూహెచ్ఎఒ పిలుపునిస్తున్నది.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలి



జనసైన్యం సిటి

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్న పేట మండలం జనగామ గ్రామంలో మెగా ఫామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి.

కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి,జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శివయ్య, ఇతర ముఖ్య నేతలు , అధికారులు .

ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు సంపత్ ను అభిందింవి సత్కరించిన మంత్రులు .

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

జనగామ లో ఆయిల్ ఫామ్ సాగు కోసం మొక్కలు నాటినందున మీకు అభినందనలు..తన 8 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుతున్న రైతు సంపత్ కి అభినందనలు.

ఆయిల్ ఫామ్ సాగు పెంచడానికి 5 ఎకరాల పైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశాం.ఆయిల్ ఫామ్ డిమాండ్ కి తగ్గ ఉత్పత్తి లేదు.. రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలి.మనకు కూత వేటు దూరంలో నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను ముఖ్యమంత్రి ం ప్రారంభించారు.

హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి విజ్ఞప్తి అన్ని గ్రామాల సర్పంచ్ లు , ప్రజా ప్రతినిధులు అధికారులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలి.జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతుంది..

ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు దాటిస్తే 5 లక్షలు ,పెద్ద గ్రామాల్లో 200 ఎకరాల పైన సాగు ప్రోత్సహిస్తే 10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తాం..

ఎల్ నినో రాబోతుంది..తీవ్ర కరువు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయి.. రైతులు ఆరుతడి పంటలు వేసుకోవచ్చు.5 ఎకరాలు ఉన్న రైతు 3 ఎకరాలు ,10 ఎకరాలు ఉన్న రైతు 7 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి దీని ద్వారా కోతుల బెడద ఉండదు , వాతావరణ మార్పులు ఇబ్బంది ఉండదు...4 సంవత్సరాల వరకు అంతర్ పంటలు సాగు చేయవచ్చు.. ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుంది.రైతు భరోసా వస్తుంది. ఎకరాకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు సబ్సిడీ ఇస్తుంది..ఎకరాకు 50 వేల రూపాయలు అందిస్తున్నాం..నర్మేట లో 40 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ ఫామ్ వస్తుంది..రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించాలి..కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి ద్వారా ఫ్ం లకు శంకుస్థాపన చేసుకుంటున్నాం.టామ్ కాం కంపనీ ద్వారా విదేశాలకు వెళ్ళే వారికి ఉద్యోగాలు రావడానికి ఉద్యోగ మేళా ఉపయోగించుకోవాలి..

మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ..

ఈ ప్రాంతంలో 50 వేల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. ఇప్పటికే 14 వేల ఎకరాల్లో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుంది.

ఆయిల్ ఫామ్ సాగు చేసే వారికి 4 సంవత్సరాల వారికి సబ్సిడీ వస్తుంది.రైతు భరోసా ఇస్తారు.. దేశానికి ఆయిల్ ఫామ్ అత్యవసరం..ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయి.. ఆయిల్ ఫామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు మనమే ఉత్పత్తి పెంచాలి.4 సంవత్సరాలు ఓపిక పడితే తర్వాత మంచి లాభాలు ఉంటాయి..గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగింది.. గోదాం లు నిండి ఉన్నాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి బయటకు రైస్ ఎగుమతి కావడం లేదు..అదనంగా fci వాళ్ళు రైస్ తీసుకోవడం లేదు..దీనికి ఆయిల్ ఫామ్ కి పెద్దగా నీళ్ళు అవసరం లేదు..హుస్నాబాద్ కి దగ్గరలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది ..మనం ఎక్కువగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయి.

ఆయిల్ ఫామ్ సాగు విషయంలో ప్రోత్సాహకాలు ఉండాలి.. జిల్లాలో 50 వేల ఎకరాలు విజయవంతంగా పూర్తి చేస్తే ఇతర రైతులు ముందుకు వస్తారు.చెన్నూరు లో కూడా ఆయిల్ ఫామ్ సాగు వైపు చూస్తున్నారు..రాజకీయ నాయకులు అధికారులు గ్రామాల్లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించాలి ..100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ 5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే జిల్లా ఇంచార్జీ మంత్రి గా నేను కూడా 5 లక్షలు ఇస్తాను..

# మానవతా విలువల కనుమరుగుతో శితిల మవుతున్న సమాజం



వడ్డేపల్లి మల్లేశం

**చట్టబద్ధమైన హత్యలు, ముఠా తగాదాలు, దోపిడీ వ్యవస్థ. మానవతా విలువల కనుమరుగుతో శితిల మవుతున్న సమాజం. అదుపు చేయలేని వ్యవస్థతో సర్వత్రా కన్నీరు.పాలనా వైఫల్యం కాదా**

సర్వత్రా అనర్థాలు అగచాట్లు ఆందోళనలు అసహనం నిరాశ నిస్పృహలు ఈ లక్షణాలున్న పాలనా వ్యవస్థలో ఏ రంగం కూడా బతికి బట్ట కట్టే అవకాశం లేదు ఒక్క పెట్టుబడిదారీ కార్పొరేట్ వ్యవస్థ తప్ప. ప్రభుత్వాలు ప్రజల పక్షాన పని చేయడం కాకుండా పెట్టుబడిదారులకు అండగా ఉంటున్నాయని బుద్ధి జీవులు మేధావులు చేస్తున్న ఆరోపణలకు బలమైనటువంటి సాక్షాధారాలు ఉన్నట్లుగా గుర్తించవచ్చు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల అప్పుల ఎన్నింటినో మాఫీ చేసి లక్షల కోట్ల రూపాయలను ప్రజలకు అందకుండా చేసినటువంటి పాలనా వ్యవస్థ మనది. ప్రభుత్వ రంగ సంస్థలను క్రమంగా నీరుగార్చి ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తూ భద్రత లేని పా లనా వ్యవస్థను సృష్టించే క్రమంలో నేడు ప్రభుత్వాలు ముందున్నవి. ప్రజలను ప్రభువులు గా చూడవలసినటువంటి పాలనా వ్యవస్థ యాచకులుగా బానిసలుగా అడుక్కుతినేవారుగా పరిగణనలోకి తీసుకున్నప్పుడు అంతే స్థాయిలో ప్రజలు కూడా ఉచితాలు తాయిలాలు వాగ్దానాలకు కొంత తలవొగ్గిన పరిస్థితులలో పాలకులు ప్రజల మీద స్వారీ చేస్తున్నట్లు మనకు అర్థమవుతుంది. కానీ మాట వరసకు మాత్రం పాలకులు మేము ప్రజలకు సేవకులమని ప్రజల ఆస్తిపాస్తులకు కాపలాదారులమని నమ్మబలికే ప్రయత్నం చేయడం నిత్యం కల్లారా చూస్తూనే ఉన్నాం .ఇదంతా కూడా చట్టబద్ధంగా జరుగుతున్న దోపిడీ,మోసం, వంచన కాదా?

## భి న్న రంగాలలో మోసపోతున్న ప్రజలు

ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు రైతులు కార్మికులు, చేతి వృత్తుల వాళ్ళు వ్యవసాయ ఇతర అవసరాల రీత్యా కార్యాలయాలలోకి వెళ్ళినప్పుడు వాళ్ల బాధ వర్ణాతీతం. లంచం లేకుండా పనులైన దాఖలా లేదు కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగినా ఫలితం లేకపోవడంతో విధి లేని పరిస్థితులలో అడిగినంత సొమ్ము అర్పించి పనులు చేసుకుంటున్నారు ఒక దశలో ప్రతిఘటించిన సందర్భాలు అనేకం. అంటే ప్రజాస్వామ్యానికి ఇదేనా నిర్వచనం? ఇదే సందర్భంలో అధికారులు ఉద్యోగులు, ముఖ్యంగా ప్రజలను వినియోగదారులను మోసగిస్తూ లక్షలు కోట్లను కూడబెడుతూ ఇటీవల కాలంలో చట్టానికి చిక్కిన సందర్భాలు అనేకం. అయినా ప్రభుత్వంలో చలనం లేదు అధికార యంత్రాంగంలో కనీసం పశ్చాత్తాపం కూడా లేదు. దొరికితే దొంగ లేకపోతే దొర అనే చందంగా ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ ప్రభుత్వ రంగంలోనూ అవినీతికి పాల్పడుతూ అక్రమంగా సంపాదిస్తున్న విధానం అవహేళనకు అవమానానికి నిదర్శనం అంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? ఇంకా ఉద్యోగులు అధికార యంత్రాంగం సంఘాలు నాయకత్వం కూడా ఉద్యోగుల యొక్క తప్పిదాలను ఎక్కడ కూడా మందలించి అటువైపు వెళ్ళకుండా అడ్డుకున్న దాఖలా మనకు కనిపించదు. అంటే ఈ అధికార యంత్రాంగం యొక్క అవినీతిలో అందరూ భాగస్వాములేనా అని అనుమానం రాక మానదు. రాజకీయ యంత్రాంగంలో అవినీతి కొనసాగినంత కాలం ఉద్యోగ యంత్రాంగంలో అవినీతి కొనసాగుతుందని వాదన ఒకటి బలంగా ఉంది. రాజకీయ నాయకుల యొక్క అవినీతి పైన అనేక సందర్భాలలో విచారణ సంస్థలు విచారణ చేపట్టినప్పటికీ మొక్కుబడిగానే కాలయాపనతో దశాబ్దాలు గడిచిపోయిన సందర్భం మనకు తెలుసు. ఇటీవలి కాలంలో కార్ల రేస్ కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణం ఫోన్ టాపింగ్ అంశాలు భారీగా తెరమీదకి వచ్చినప్పటికీ అంతే స్థాయిలో కనుమరుగైన విషయాన్ని గమనిస్తే పాలకులు ప్రతిపక్షాలు కూడా ఒకే తానులోని ము క్కలని అర్థమవుతూనే ఉంది. అంతే స్థాయిలో భారతదేశ వ్యాప్తంగా ప్రతి చోటా అవినీతి రాజ్యమేలుతుంటే అయోధ్య రాముని యొక్క ఆస్తిపాస్తులను కూడా కొల్లగొట్టడానికి ఉద్యోగులు వెనుకకు పోలేదంటే ఎంత దుర్మార్గపు వ్యవస్థ కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. పైగా జైశ్రీరామ్ అంటూ మంత్రాలు జపించి ఆ వెనుక ఇంత కు ట్రలకు పాల్పడుతున్నారంటే ఈ దేశంలో కొనసాగుతున్న వ్యవస్థ ఏమిటి? దీనికి బాధ్యులు ఎవరు? అచేతనమైనటువంటి ప్రజా చైతన్యం, పాలనా వ్యవస్థలోని నిర్లిప్తత, స్వార్థంతో సామాన్య ప్రజలకు ద్రోహం చేస్తే ప్రశ్నించే వాళ్లను టార్గెట్ చేస్తే ఎలా ?

## మరిన్ని అనర్థాలు

హత్యలు దోపిడీలు దొంగతనాలు మానభంగాలు నిరంతరం కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయితే మహిళల జోలికి వెళ్తే ఇదే చివరి రోజు అవుతుందని ఉప



ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి కూడా అనేక సందర్భాల్లో హెచ్చరించిన విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి. అయితే లాభం ఏముంది పోలీసుల సమక్షంలోనే వాళ్ల నియంత్రణలోనే వ్యక్తులు కనుమరుగవుతూ విచారణ నెలల తరబడి చేసినా కూడా కనీసం శవం దొరకలేదంటే ఇది చట్టబద్ధమైనటువంటి నేరం కాదా? ఇక కల్తీ ఇస్తారాజ్యంగా కొనసాగుతుంటే నెలల తరబడిగా నిల్వ ఉన్నటువంటి మాంసాహారాలు ఇతర ఆహార పదార్థాలను యదేచ్ఛగా ప్రజలకు సరఫరా చేస్తూ ఉంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వాలను ఏమనాలి? ఇక అనుమతులు లేకుండా రాజభవనాలను నిర్మిస్తూ ఉంటే చోద్యం చూడడం సామాన్య ప్రజలకు మాత్రం అనుమతులు కావాలంటే లక్షలు వేళల్లో డిమాండ్ చేయడం కనీసం ఒక సొంత ఇల్లు కట్టుకోవడానికి కూడా నోచుకోకపోవడం నిరంతరం కళ్ళ ముందు జరుగుతున్న కటోర సత్యాలు. ప్రజలను కంటి రెప్పల వలె కాపాడడానికి ఉన్నది మాత్రమే పాలనా వ్యవస్థ కానీ ఉన్న కంటి రెప్పలనే కాల్చివేసి కను గుడ్డను పీకి వేసే విధంగా పాలనా వ్యవస్థ కొనసాగితే ప్రభుత్వ రంగంలో విద్య వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తూ ఉంటే సామాన్యుల యొక్క కొనుగోలు శక్తి కనుమరుగు కావాల్సిందేనా ?ఈ రకంగా ప్రభుత్వాలు తమ మనగడ కొనసాగిస్తున్నది పెట్టుబడిదారీ వ్యవస్థ అవినీతిపరులు ఆగడాలకు పాల్పడుతున్న వారి కోసమేనా? వారి అంతం చూడడానికి ప్రభుత్వాలు పని చేయకూడదా? పాలకులు మాత్రం అవినీతిని ఆకృత్యాలను సహించేది లేదని ఇది చివరి రోజు అని బాహాటంగా చెబుతున్నప్పటికీ ఎక్కడ కూడా చివరి రోజు కాలేదు పైగా నెలలు సంవత్సరాలుగా అరాచకాలు కొనసాగుతూ ఉంటే మౌనం వహించడం ఇది కావాలని చేస్తున్న నటనయా? లేక పెట్టుబడుదారి వర్గం యొక్క ఒత్తిడియా అర్థం కావడం లేదు .అధిక ధరల భారంతో మరొక దిక్కు వర్షాలు లేక వ్యవసాయదారులు కొనుగోలు చేయలేక పెట్టుబడికి రుణ సహాయం అందక వేసిన పంటలు ఎండిపోతూ ఉంటే కుమిలిపోతున్నారు. పేదలు అన గారిన వర్గాలు కూడా తమ పిల్లలకు విద్యను వైద్యాన్ని ప్రైవేటు రంగంలో అందుకోలేక ప్రభుత్వ రంగంలో సరైనటువంటి నాణ్యమైన విద్య వైద్యం ఏర్పాటుకు ప్రభుత్వాలు చిత్తశు ద్ధిగా లేని కారణంగా ఊ గిసలాట మనస్తత్వంతో పేద వర్గాలు ప్రైవేటు వైపు కొమ్ము కాస్తూ అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటిని ప్రజలను కొనుగోలు శక్తిని తగ్గించి వారి యొక్క రక్షణను భద్రతను చూడనటువంటి ప్రభుత్వం యొక్క చట్టబద్ధమైన హత్యలు గానే భావించాలని నిపుణులు మానసిక వేత్తలు సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నప్పుడు ప్రభుత్వాలపై ఇన్ని అనర్థాలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎంతగానో ఉంది.







అనిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు



లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



తిరుపతికి జన్మదిన శుభాకాంక్షలు

# భారత్-ఇండోనేషియా సంబంధాలు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

భారత్--ఇండోనేషియా సంబంధాలు కేవలం రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక అనుబంధం మాత్రమే కాదు. ఆసియా--పసిఫిక్ ప్రాంత భవిష్యత్తును ప్రభావితం చేసే వ్యూహాత్మక భాగస్వామ్యంగా కూడా అవి మారాయి. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ప్రజాస్వామ్య దేశం భారత్ కాగా, అత్యధిక ముస్లిం జనాభా కలిగిన ప్రజాస్వామ్య దేశం ఇండోనేషియా. వేల ఏళ్లుగా వాణిజ్యం, బౌద్ధం, హిందూ సంస్కృతి, సముద్ర మార్గాల ద్వారా ఈ రెండు దేశాల మధ్య సాంస్కృతిక బంధాలు ఏర్పడ్డాయి. నేటి కాలంలో ఆ బంధాలు ఆర్థిక, భద్రతా, సముద్ర, ఇంధన, డిజిటల్ రంగాలకు విస్తరించినప్పటికీ, వాటి పూర్తి సామర్థ్యం ఇంకా ఆచరణలోకి రాలేదనే విమర్శ బలంగా వినిపిస్తోంది.

ఇటీవలి కాలంలో రెండు దేశాల నాయకుల పరస్పర పర్యటనలు, రక్షణ సహకార ఒప్పందాలు, సముద్ర భద్రతపై సంయుక్త చర్చలు, ఇండో-పసిఫిక్ వ్యూహంపై సమన్వయం వంటి అంశాలు సంబంధాలను మరింత బలోపేతం చేశాయి. అయినప్పటికీ, రాజకీయ ప్రకటనలు ఎంత బలంగా ఉన్నాయో, ఆర్థిక ఫలితాలు అంతగా కనిపించడం లేదు. ప్రపంచ వేదికలపై పరస్పర మద్దతు ప్రకటించడం ఒక విషయం అయితే, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యం, ప్రజల మధ్య ప్రత్యక్ష అనుసంధానం వంటి రంగాల్లో పురోగతి సాధించడం మరో విషయం.

భారత్ "యాక్ట్ ఈస్ట్" విధానాన్ని అమలు చేస్తుండగా, ఇండోనేషియా తన "గ్లోబల్ మెరిటైమ్ ఫుల్క్రమ్" దృష్టికోణాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఈ రెండు విధానాల మధ్య సహజమైన అనుసంధానం ఉంది. ముఖ్యంగా హిందూ మహాసముద్రం, మలక్కా జలసంధి, అండమాన్ సముద్ర ప్రాంతాలు ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన సముద్ర మార్గాలు. ఈ నేపథ్యంలో సముద్ర భద్రత, నౌకాదళ విన్యాసాలు, అక్రమ రవాణా నిరోధం, సముద్ర దోపిడీ నియంత్రణ, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో సహకారం పెరగడం సానుకూల పరిణామమే. అయితే ఈ సహకారం ఇప్పటికీ పరిమిత స్థాయిలోనే ఉందని చెప్పాలి. సంయుక్త కార్యాచరణ కంటే ప్రకటనలే ఎక్కువగా కనిపిస్తున్నాయన్న విమర్శకు కొంత వాస్తవం ఉంది.

ఆర్థిక రంగంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పెరుగుతున్నప్పటికీ, రెండు దేశాల ఆర్థిక పరిమాణంతో పోలిస్తే అది ఇంకా చాలా తక్కువ. భారత్ ఇండోనేషియా నుంచి ప్రధానంగా బొగ్గు, పామాయిల్, ఖనిజాలను దిగుమతి చేసుకుంటుండగా, ఔషధాలు, ఆటోమొబైల్ ఉత్పత్తులు, ఉక్కు, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఈ వాణిజ్యంలో విలువ ఆధారిత ఉత్పత్తుల కంటే ముడి పదార్థాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉండటం ఒక బలహీనత. ఉమ్మడి తయారీ పరిశ్రమలు, సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, కృత్రిమ మేధస్సు వంటి భవిష్యత్ రంగాల్లో భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు.

ఇండోనేషియాలో నికెల్ వంటి కీలక ఖనిజ సంపద విస్తారంగా ఉంది. విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీకి ఇవి అత్యంత అవసరం. భారత్ తన హరిత ఇంధన లక్ష్యాలను సాధించాలంటే ఇండోనేషియాతో దీర్ఘకాలిక ఖనిజ భాగస్వామ్యం అత్యంత ప్రాధాన్యమైనది. కానీ ఈ అవకాశాన్ని చైనా ఇప్పటికే విస్తృత పెట్టుబడులతో వినియోగించుకుంది. ఇండోనేషియాలో మౌలిక వసతులు, గనులు, పరిశ్రమలలో చైనా ప్రభావం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో భారత్ పోటీ చేయాలంటే వేగవంతమైన నిర్ణయాలు, పెట్టుబడి విధానాల్లో స్పష్టత, ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.




రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారం పెరుగుతున్నా, అది ఇంకా ప్రారంభ దశలోనే ఉందని చెప్పాలి. సముద్ర భద్రతపై ఇరు దేశాలకు ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ఆధునిక రక్షణ సాంకేతికత, ఆయుధ ఉత్పత్తి, ఇంటెలిజెన్స్ పంచుకోవడం, సైబర్ భద్రత వంటి రంగాల్లో మరింత లోతైన భాగస్వామ్యం అవసరం. కేవలం సైనిక విన్యాసాలు నిర్వహించడం మాత్రమే వ్యూహాత్మక భాగస్వామ్యానికి సరిపోదు. స్థిరమైన సంస్థాగత సహకార వ్యవస్థను కూడా నిర్మించాలి.

సాంస్కృతికంగా చూస్తే, రామాయణం, మహాభారతం, బాలి ద్వీపంలోని హిందూ సంప్రదాయాలు, బోరోబుదూర్ వంటి బౌద్ధ వారసత్వ కట్టడాలు భారత్--ఇండోనేషియా అనుబంధానికి చారిత్రక గుర్తులు. అయినప్పటికీ ఈ వారసత్వాన్ని ఆధునిక సాఫ్ట్ పవర్‌గా మలచడంలో రెండు దేశాలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదు. విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త విశ్వవిద్యాలయ పరిశోధనలు, పర్యాటక ప్రోత్సాహం, భాషా అధ్యయన కేంద్రాలు, సినీ--సాంస్కృతిక సహకారం ఇంకా విస్తరించాల్సి ఉంది. ప్రజల మధ్య సంబంధాలు బలపడితేనే ప్రభుత్వాల మధ్య ఒప్పందాలకు శాశ్వత బలం లభిస్తుంది.

ఇంకొక ముఖ్యమైన అంశం ప్రాంతీయ దౌత్యం. ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య (ఆసియాన్)లో ఇండోనేషియా ప్రభావశీల దేశం. భారత్‌కు ఆసియాన్‌తో సంబంధాలు మరింత బలోపేతం కావాలంటే ఇండోనేషియా కీలక భాగస్వామిగా ఉంటుంది. అదే సమయంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా--చైనా వ్యూహాత్మక పోటీ వేగంగా పెరుగుతోంది. ఈ పోటీలో భారత్, ఇండోనేషియా రెండూ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక ప్రభావం ఇండోనేషియాపై అధికంగా ఉండటం వల్ల ప్రతి అంశంలో భారత ప్రయోజనాలకు జకార్తా బహిరంగంగా మద్దతు ఇస్తుందని ఆశించడం వాస్తవిక దృక్పథం కాదు. అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు కంటే శాశ్వత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఉంటుందనే సత్యాన్ని భారత్ ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలి.

ఈ సంబంధాలపై విమర్శనాత్మకంగా పరిశీలిస్తే, రెండు దేశాలు అవకాశాలను గుర్తిస్తున్నప్పటికీ, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడంలో నెమ్మదిగా వ్యవహరిస్తున్నాయి. అనేక అవగాహన ఒప్పందాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో ఉంది. నిర్ణయాల అమలులో జాప్యం, అధికార యంత్రాంగంలోని సంక్లిష్టత, పెట్టుబడి అడ్డంకులు, సరైన రవాణా అనుసంధానం లేకపోవడం వంటి అంశాలు సహకారాన్ని పరిమితం చేస్తున్నాయి. కేవలం ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించడం ద్వారా సంబంధాలు బలపడవు; నిరంతర అమలు యంత్రాంగం, కొలిచే లక్ష్యాలు, సమయపాలన కూడా అంతే అవసరం.

ప్రస్తుత ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే భారత్--ఇండోనేషియా సంబంధాలు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం సంతరించుకునే అవకాశముంది. సరఫరా గొలుసుల పునర్వ్యవస్థీకరణ, హరిత ఇంధన మార్పు, సముద్ర భద్రత, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఉగ్రవాద నిరోధం, వాతావరణ మార్పు వంటి అనేక రంగాల్లో ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఈ అవకాశాలను వాస్తవ ఫలితాలుగా మార్చాలంటే దౌత్య ప్రకటనల కంటే కార్యాచరణకు, సంకల్పాల కంటే అమలుకు, భావోద్వేగ చారిత్రక అనుబంధాల కంటే పరస్పర ఆర్థిక ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే భారత్--ఇండోనేషియా సంబంధాలు ఆసియాలో స్థిరత్వానికి, ప్రాంతీయ అభివృద్ధికి, సమతుల్య అంతర్జాతీయ వ్యవస్థ నిర్మాణానికి నిజమైన వ్యూహాత్మక భాగస్వామ్యంగా నిలుస్తాయి.

## ఐవివై మరియు సిద్ధార్థ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బ్రోవ్ ఏఐ రోబోటిక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్పో




**జనసైన్యం సిటి**

కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐ వి వై మరియు సిద్ధార్థ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జూలై 11 న విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో BrovAI - y sÁT Robotics & Artificial Intelligence Exposను నిర్వహిస్తున్నాయి. ఈ ఎక్స్పోలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, Cyber Security, స్మార్ట్ టెక్నాలజీలకు సంబంధించిన వినూత్న ప్రాజెక్టులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, విద్యార్థుల ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.ఐవివై విద్యాసంస్థల చైర్మన్ శ్రీ పసుల మహేష్ కో చైర్మెన్ శ్రీ దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ, "భవిష్యత్ ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు చిన్న వయస్సు నుంచే అలవర్చుకోవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఈ ఎక్స్పోను నిర్వహిస్తున్నాం" "పుస్తకాల పరిజ్ఞానంతో పాటు ప్రయోగాత్మక విద్య కూడా అవసరం. ఈ ఎక్స్పో విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని, సృజనాత్మకతను, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది" అని వారు పేర్కొన్నారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఈ ఎక్స్పోకు హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం , సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాలు , సాంకేతిక అవగాహన మరింత పెంపొందుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు .

## ఉత్తరప్రదేశ్ 'ఇరిగేషన్' మినిస్టర్ బీజేపీ నాయకులు స్వతంత్ర దేవ్ సింగ్ కి ఘన సత్కారం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ లో వ్యక్తిగత పర్యటనకు విచ్చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రివర్యులు, సీనియర్ బీజేపీ నాయకులు స్వతంత్ర దేవ్ సింగ్ గారికి కరీంనగర్ నగరంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ ,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.కరీంనగర్ విచ్చేసిన మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ గారిని యాదగిరి సునీల్ రావు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ కె ఎపిపి చంద్ర,1వ డివిజన్ కార్పొరేటర్ బారీ అపర్ణ-జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సమీక్షా సమావేశం

**జనసైన్యం సిటి**



తెలంగాణ లో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో రాష్ట్ర ఇంచార్జి నేమురి శంకర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి R K సాగర్ నిర్వహించిన ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్.కందుల రాజీ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ జనసేన నాయకులు కాస రాజు పటేల్ హాజరయ్యారు.ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు, ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో పార్టీ సిద్ధాంతాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణపై రాష్ట్ర నాయకత్వం కీలక సూచనలు చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసి, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కరీంనగర్ నాయకులు వీర్ల శ్రీనివాస్ రావు, మహాదేవ రాజ్ కుమార్, పొన్నాల తిరుపతి,వేముల కళావతి, డాక్టర్ మహేష్, గాలిపెల్లి కుమార్,వేణు రెడ్డి, మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు

## తోటపల్లి గ్రామంలో నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మంత్రులు



**జనసైన్యం సిటి**

హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో 45.15 కోట్ల రూపాయలతో(అధునాతన సాంకేతిక కేంద్రం)నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ ,వివేక్ వెంకట్ స్వామి.

కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ , మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు.

హుస్నాబాద్ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ATC).తెలంగాణ ప్రభుత్వం, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (TTL) భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను (Industrial Training Institutes) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందించడం, ఉపాధి అవకాశాలను పెంచడం , పరిశ్రమలు, మీవీజులకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం ,ఇండస్ట్రీ 4.0 అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను ఆధునీకరిస్తుంది ..

శిక్షణ పొందే రంగాల్లో ప్రొడక్ట్ డిజైన్ , మాన్యుఫాక్చరింగ్ 3డి ప్రింటింగ్ ,రోబోటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, మాన్యుఫాక్చరింగ్ ఎగ్జిక్యూషన్ సిస్టమ్స్ ,ఎలక్ట్రిక్ వాహనాలు (E V) ,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) పై శిక్షణ అందించడం జరుగుతుంది..

ఒక్క A T C ఖర్చు: ?45.15 కోట్లు

అందులో టాటా టెక్నాలజీస్ వాటా: ?31.05 కోట్లు

యంత్రాలు , సాఫ్ట్వేర్ ,పరికరాలు, శిక్షణ సామగ్రి అందించడం జరుగుతుంది..రాష్ట్ర ప్రభుత్వ వాటా: ?14.01 కోట్లు భవన నిర్మాణం,విద్యుత్ పనులు, ఫర్నిచర్ ,పుస్తకాలు, ఇతర సదుపాయాలు కల్పిస్తారు.రాష్ట్ర వ్యాప్తంగా 65 ~జల మొత్తం వ్యయం: ?2,379.63 కోట్లు ఖర్చు చేస్తుంది ఇప్పటి వరకు 4,750 మంది అభ్యర్థులు ూవీజూవీ ద్వారా విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం నమోదు అయ్యారు.

గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో 54 A T Cలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

దీంతో రాష్ట్రంలో 65 + 54 = 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పడనున్నాయి.వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, ఐసీఆర్ఐశాట్ (ICRISAT), కేవీకేలు (KVKs), అటారి (ATARI) తదితర సంస్థలతో సమావేశాలు నిర్వహించి అవసరమైన కోర్సులను గుర్తించారు.

ఒక్క A T Cలో మొత్తం ప్రవేశ సామర్థ్యం 288 మంది.

శిక్షణార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ,నెలవారీ స్టైపెండ్.ప్రతి శిక్షణార్థికి నెలకు ?2,000 స్టైపెండ్ అందజేస్తారు..రాష్ట్రవ్యాప్తంగా 34,344 మంది శిక్షణార్థులకు ఈ ప్రయోజనం ఉంటుంది.18,890 మంది పురుష శిక్షణార్థులకు రెండు జతల యూనిఫాంలు.6,101 మంది మహిళా శిక్షణార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేస్తారు. ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ ఐటీఐ ఆధునిక సాంకేతిక శిక్షణా కేంద్రంగా మారి, స్థానిక యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

45 కోట్ల 15 లక్షల రూపాయల తో ఏటీసీ అధునాతన సాంకేతిక కేంద్రం కి భూమి పూజ చేయడం జరిగింది .

హుస్నాబాద్ వెనుకబడిన ప్రాంతం అని వీలులేకుండా అన్ని నియోజవర్గాల కంటే ముందుండాలి అని అ టూరిజం , విద్య, వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం .త్వరగా ఏటీసీ నిర్మాణం పూర్తి చేయాలి.288 మందికో ఐటీఐ విద్యార్థులకు వివిధ కోర్సులు పూర్తి చేసుకునే వారికి నెలకి 2 వేల వరకు అందివ్వడం జరుగుతుంది.ఇక్కడ పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ కాలేజీ , ఎల్లమ్మ చెరువు టూరిజం అన్ని విభాగాల్లో అభివృద్ధి జరుగుతుంది.విదేశాల్లో లక్షల్లో జీతాలు వచ్చే ఉద్యోగాల కోసం టామ్ కామ్ ఉద్యోగ మేళా జరుగుతుంది .గౌరవెల్లి కి సంబదించి కేంద్రం నుండి ఈరోజు బృందం వచ్చింది .

70 వేల మంది రైతులకు అన్యాయం జరుగుతుంది .. 14 మంది రైతులు మీ ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న .గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల లు 220 కోట్లు ప్రభుత్వం కేటాయించింది .250 పడకల ఆసుపత్రి అవుతుంది .. పబీజీ మెడికల్ కాలేజీ వస్తుంది .నాలుగు జిల్లాలకు మధ్యలో ఉన్న హుస్నాబాద్ నాలుగు లైన్ల రోడ్డు తో అభివృద్ధి జరుగుతుంది అర్బన్ ఫారెస్ట్ పార్క్ నిర్మాణం జరుగుతుంది మహా సముద్రం గండి , భైరవ స్వామి గుడి ఈ ప్రాంతాలు అభివృద్ధి జరుగుతున్నాయి.

మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ..

తెలంగాణ ఉద్యమంలో పొన్నం ప్రభాకర్ గారితో కలిసి పోరాడాం .మా నాన్న గారిని నాలుగుసార్లు ఇక్కడి నుండి పార్లమెంట్ సభ్యులుగా గెలిపించారు .కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 5-10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంచడం జరిగింది ,పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు, అన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు అందివ్వడం జరుగుతుంది ..

ఏటీసీ సెంటర్ల ద్వారా అధునాతన టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు ఉద్యోగం అవకాశాలు వస్తున్నాయి .జర్మనీ తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగాలు అందివ్వడం జరుగుతుంది హుస్నాబాద్ లో ఆయిల్ పామ్ సాగు కు ప్రోత్సాహకం అందిస్తున్నారు .చెన్నూరు మందమర్రి లో ఏటీసీ సెంటర్ లో జర్మన్ భాషా నేర్పించడం జరుగుతుంది.రాష్ట్రంలో 4 వేల కోట్ల తో 119 ఏటీసీ లు ప్రారంభించడం జరుగుతుంది.

మా దగ్గర జర్మన్ భాషా నేర్చుకునే వారికి వెయ్యి రూపాయలు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుంది .ఏటీసీ సెంటర్ రోల్ మోడల్ గా ఉండాలి .ఏటీసీ సెంటర్ లో నెలకి 2 వేల రూపాయలు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుంది.దేశంలో ఎక్కడ లేని విధంగా టామ్ కాం సంస్థ తెలంగాణ లో ఉంది దీనికి 90 కోట్లు కేటాయించడం జరిగింది ..టామ్ కాం ప్రభుత్వం ద్వారానే ఉద్యోగాలు అందివ్వడం జరుగుతుంది .ఏటీసీ సెంటర్ ప్రారంభించిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెంచాలి నేను రోజు ఫాలో అప్ చేస్తాను .ఇక్కడ డ్రైవింగ్ స్కూల్ పెడతాం డ్రైవర్లకు విదేశాల్లో 10 వేల మందికి అవకాశాలు ఉన్నాయి.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయడం కోసం మరో 2నెలల సమయం పొడిగించండి




**జనసైన్యం సిటి**

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి కావడం కోసం మరో రెండు నెలల సమయాన్ని పొడిగించాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, శుక్రవారం పట్టణంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో హెల్ప్ డెస్క్ ద్వారా, ఎంఐఎం పార్టీ వాలంటీర్లు, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో నింపే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. శుక్రవారం ఎంఐఎం కార్యాలయానికి సెలవు రోజు అయినప్పటికీ పలు డివిజన్ల ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను నింపే ప్రక్రియను కొనసాగించాలని తమ దృష్టికి తీసుకురాగా, ప్రజల విజ్ఞప్తి మేరకు శుక్రవారం రోజు సైతం ఎన్యూమరేషన్ ఫారాలను, ఎంఐఎం పార్టీ ద్వారా జిరాక్స్ కాపీలను ఉచితంగా అందజేసి ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో ఫారాలను నింపే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్యుమరేషన్ ఫారాలను ఫిలప్ చేసేందుకు ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం ఇప్పటికి 40 శాతం మాత్రమే పూర్తయిందని, పూర్తిస్థాయిలో ఎన్యుమరేషన్ ఫారాలను భర్తీ చేసే ప్రక్రియ ఆఫ్లైన్, ఆన్లైన్ పూర్తి కావాలంటే మరో రెండు నెలల సమయం పడుతుందన్నారు. బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి తిరిగి పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నారని, ఇంటి అడ్రస్ లు తెలియక, ఓటర్ ఐడి లో ఉన్న ఫోన్ నెంబర్లు పనిచేయక ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్నికల సంఘం ఇచ్చిన నెల సమయంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి కావడం కష్టమని చెప్పారు. ఓవైపు ప్రజలు, మరోవైపు బిఎల్వోలు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అనేక సందేహాలు, నివృత్తి కాకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చాలాచోట్ల ఎన్యుమరేషన్ ఫారాలు నింపేందుకు సరైన గైడింగ్ చేసే వాళ్లు లేక తప్పుగా ఎన్యుమరేషన్ ఫారాలు నింపుతున్నారని, ఇదంతా సరిచేసి పూర్తి కావాలంటే ఖచ్చితంగా టైం పొడిగించాలని ఎన్నికల సంఘానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మహిళల కోసం శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ కార్యక్రమంలో 60వ డివిజన్ కార్పొరేటర్ నసీం సుల్తాన ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ రాఫియ సుల్తాన, మాజీ కోఆప్షన్ సభ్యురాలు ముంతాజ్ బేగం బాబుజానీ, వాలంటీర్లు అబ్దుల్లా ఖాన్, షేక్ రెహన్, యునూస్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'సర్' లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ధర్మపురిలో 'సర్' ప్రక్రియ ను పరిశీలించిన మంత్రి అడ్లూరి.



**జనసైన్యం సిటి**

భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన 'సర్ 'లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో 'సర్ 'ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటు హక్కును పొందాలని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును అందించారని మంత్రి అడ్లూరి అన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో ఓటరు నమోదు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి తాను క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు మంత్రి తెలిపారు. ఓటర్లు ప్రతి ఒక్కరు అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటరు నమోదులో భాగస్వాములు అవుతున్న అధికారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఓటరు నమోదుకు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారాన్ని అందించి 'సర్' లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మితో పాటు అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు ఉన్నారు.

## కళాకారునికి నివాళి



**జనసైన్యం సిటి**

తెలంగాణ నాటక రంగంలో విశిష్ట సేవలందించిన సీనియర్ కళాకారుడు, విద్యావేత్త, నటుడు, రచయిత, దర్శకుడు పొడి శెట్టి దేవవరం ఈ రోజు తెల్లవారుజామున హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన మృతి కరీంనగర్ జిల్లా కళా, సాంస్కృతిక రంగాలకు తీరని లోటుగా పలువురు ప్రముఖులు అభివర్ణించారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత ఐదు దశాబ్దాలుగా సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించే అనేక నాటకాల్లో నటుడిగా, దర్శకుడిగా, రచయితగా సేవలందించిన దేవవరం కరీంనగర్ నాటక రంగానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. ఆయన తన ప్రతిభతో అనేక మంది యువ కళాకారులకు మార్గదర్శకుడిగా నిలిచి, శిష్యబృందాన్ని తీర్చిదిద్దారు.

తెలంగాణ ప్రాంతంలో నాటక కళాభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని, ఆయన శిక్షణ పొందిన కళాకారులు నేటికీ వివిధ రంగాల్లో సేవలందిస్తున్నారని సహచర కళాకారులు గుర్తు చేసుకున్నారు. వృద్ధాప్య దశలో కూడా కళాపట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, కళాకారులకు ప్రోత్సాహం అందించడంలో ముందుండేవారని వారు పేర్కొన్నారు. ఆయన మరణంతో కరీంనగర్ కళారంగం ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని, అనుభవజ్ఞుడైన కళాకారుడిని కోల్పోయిందని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ కళాకారులు గుండా మల్లయ్య, మల్లారెడ్డి, జి. కృపాదానం, వి. గోపాల్ రావు, కె. రమణయ్య, కూనమల్ల రమేష్ బాబు, తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షులు కె.వి. బాబురావు, వరంగల్ మధుసూదనాచారి తదితరులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, దేవవరం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. "రంగస్థలంపై వెలిగిన ఒక దీపం ఆరిపోయినా, ఆయన కళాసేవలు మరియు స్ఫూర్తిదాయకమైన జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి" అని కళాకారులు భావోద్వేగంతో నివాళు లర్పించారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం



**జనసైన్యం సిటి**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని,ఫీజుల నియంత్రణ చట్టం తీసుకుని రావాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయింది. ఈ సందర్భంగా విద్యార్థులపై కరీంనగర్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు.

ఈ చర్యలను,పోరాడుతున్న విద్యార్థి నాయకులపై అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన పేరుతో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ధ్యేయం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు, ఇచ్చిన హామీలను అమలు చేయమంటే కేసులు, నిర్బంధం ప్రయోగిస్తుంది. కార్పొరేట్ తరహాలో రెండు జతలు యూనిఫామ్ ఇస్తామని యూనిఫామ్ ఇవ్వలేదు. ఇంటర్ విద్యార్థులకు 2 నెలలు గడుస్తున్నా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదు. 10,800 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్ ఇవ్వకుండా, జీ.వో.నె: 7,8,9 తెచ్చి ఫీజులు పథకం ఎత్తివేయాలని కుట్రలు చేస్తోంది. ఫీజులు నియంత్రణ చేయకుండా లక్షలాది రూపాయలు దండుకుంటున్న కనీసం స్పందించడం లేదు, మౌలిక సదుపాయాలు లేక, మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదు. ఈ సమస్యలు పరిష్కారం చేస్తామని, తానే విద్యాశాఖ మంత్రిని అని ప్రకటించిన రేవంత్ రెడ్డి పట్టించుకోకుండా వ్యవరిస్తున్నారని వారు అన్నారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను బేషరతుగా విడుదల చేసి అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిర్బంధం ప్రయోగిస్తే మరింతగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి రంగ సమస్యలపై పోరాడతామని తెలిపారు. అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలను మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఉన్నత లక్ష్యాల సాధనకు క్రమశిక్షణతో కూడిన విద్య, నైపుణ్యాలే విజయానికి పునాది





స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాల లో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు కు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి గారు మరియు కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛరంగా ప్రారంభించారువిద్యార్థులు డిగ్రీ విద్యను కేవలం ఒక సర్టిఫికెట్ సాధనగా కాకుండా, తమ భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించి క్రమశిక్షణ, నైపుణ్యాలు, విలువలతో ముందుకు సాగాలని ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. రవీందర్ రెడ్డి అన్నారు.

ప్రస్తుతం దేశ, విదేశాల్లో డిగ్రీ విద్యకు విశేష ఆదరణ ఉందని, ఉన్నత విద్య, ఐటీ రంగం, బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర అనేక అవకాశాలు డిగ్రీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు విద్య, నైపుణ్యం, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొంటూ, ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, కాలమిస్ట్, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్, పూర్వ ఎన్‌సీసీ కంపెనీ కమాండర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ, జీవితంలో వ్యక్తిగత, కుటుంబ, వృత్తిపరమైన, సామాజిక బాధ్యతలను సమతుల్యంగా నిర్వహించిన వారే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ 3--4 గంటలు చదువుకు కేటాయించాలని, వేకువనే నిద్రలేచి సమయపాలన పాటించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేసి, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. మంచి అలవాట్లు, సంస్కారం, వినయ విధేయతలు, సత్ప్రవర్తనతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సందేశమిచ్చారు. అనంతరం కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలకు అనుగుణంగా అందిస్తున్న శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలు, ఉన్నత విద్యా మార్గాలు, పోటీ పరీక్షల కోచింగ్ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ప్రతిభ కనబరచాలని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం మరియు 200 మందికి పైగా ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### రాష్ట్రసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



**జనసైన్యం సిటి**

యువత చదువుకునే సమయంలో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి గారు తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

"ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య తో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, "నషా ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు 'సీసీ కెమెరాల' నిఘా అత్యంత కీలకం

కరీంనగర్ సీపీ గౌష్ ఆలం




శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం, ఐపీఎస్ పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసింపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 09 సీసీ కెమెరాలను, పరువెల్ల గ్రామంలోని 08 సీసీ కెమెరాలను, గునుకుల కొండాపూర్ గ్రామంలో 04 కెమెరాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు.అనంతరం గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసింపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీపీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఖాసింపేటలో విద్యార్థులు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సులో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడిన ముఖ్యాంశాలు:

సీసీటీవీల విస్తరణ:ప్రతి గ్రామం, పట్టణం మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూలను సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశం. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు.

సైబర్ నేరాలు - ఆన్‌లైన్ గేమింగ్ ముప్పు:ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ (Gaming Addictions) బారిన పడి డబ్బులు నష్టపోవడమే కాకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన: యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100' కు సమాచారం అందించాలి. యువత మత్తుకు బానిస కాకుండా క్రీడలపై దృష్టి సారించాలన్నారు.

రోడ్డు భద్రత - రహవీర్ పథకం: వాహనదారులు, ప్రయాణికులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం 'రహవీర్ పథకం'లో కింద రూ. 25,000 నగదు పురస్కారం అందిస్తుంది. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలి.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాసింపేట సర్పంచ్ చంద్రయ్య, పరువెల్ల గ్రామ సర్పంచ్ లక్ష్మి - రాంరెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు సీపీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,గన్నేరువరం ఎస్సై అవుల నరేందర్ రెడ్డిలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏనుగెక్కిన చిన్నారి



జనసైన్యం సిటి

సోషల్ మీడియాలో వివిధ రకాలైనవీడియోలు వైరల్ అవుతాయి. వాటిలో కొన్ని మనస్సుకు హత్తుకునేలా ఉంటాయి. మరికొన్ని చూసిన కొద్ది చూడాలనిపించేలా ఉంటాయి. అలాంటి ఓ వీడియో వైరల్ అవుతోంది. ఏనుగుపైకి చిన్నారి ఎక్కింది. ముద్దుగా ఉన్న ఈ వీడియో వైరల్ అవుతోంది. జంతువులు ఒక్కసారి మచ్చిక అయితే.. అవి మనషులతో స్నేహంగా మసలుతాయి. వారిపై ప్రేమాభిమానులు కురిపిస్తాయి అని స్పష్టం చేసేలా ఈ వీడియో ఉంది. ఏనుగుపైకి ఎక్కేందుకు దాని పాదం వద్దకు చిన్నారి వెళ్లింది. పాదం మీకు వెళ్లగానే.. దానిని పైకి ఎత్తింది. మెడకు కట్టిన ఎర్రనీ తాడు పట్టుకుని ఆ పాప అలవోకగా ఏనుగుపైకి దాదాపుగా ఎక్కేసింది.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ కోసం నియోజకవర్గ స్థాయిలో 10 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు




ఎస్.ఐ.ఆర్ - సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియలో భాగంగా కరీంనగర్ అర్బన్ డీసీసీ ఆధ్వర్యంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 390 పోలింగ్ బూతులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన బూత్ లెవెల్ ఏజెంట్-2 లను, క్షేత్రస్థాయిలో బీఎల్ఏ-2 ల పర్యవేక్షణ కోసం ఇదివరకే ప్రతి డివిజన్లకు ఒక సూపర్వైజర్ ను నియమించడం జరిగింది.

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ముగింపు, ఓటర్ల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించే గడువు దగ్గర పడుతుండడంతో కరీంనగర్ అర్బన్ డీసీసీ ఆధ్వర్యంలో ప్రతి బూత్ స్థాయిలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయడం. తద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో ఓటర్లకు సహాయం చేయడం, అర్హుడైన ఒక్క ఓటరు కూడా తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము.ఈ మేరకు నేడు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బూత్ లెవెల్ ఏజెంట్లు, సూపర్వైజర్లను అప్రమత్తం చేస్తూ నియోజకవర్గ స్థాయిలో కంకణాల అనిల్ కుమార్, పెంట శేఖర్, గట్టు ప్రశాంత్, బుర్ర రాహుల్, ఇమ్రాన్ గని, మహమ్మద్ ఇమ్రాన్, అసిఫ్, వసీమ్, ఆశిష్ రెడ్డి, కిమ్ ఫహద్ తో కూడిన పదిమంది సభ్యుల సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమన్వయ కమిటీ సభ్యులు సూపర్వైజర్లు మరియు బూత్ ఏజెంట్లను సమన్వయం చేస్తూ, బూత్ లెవెల్ ఆఫీసర్లు, ఎన్నికల అధికారుల ద్వారా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు, ఇతర సమస్యలను పరిశీలిస్తూ ఓటర్లకు, ఎన్నికల అధికారులకు మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆదేశాలతో ఎస్.ఐ.ఆర్ ను సమర్థవంతంగా నిర్వహించే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టడం జరిగిందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు.

## బుగ్గారంలో శ్రీ గ్లోబల్ ప్రైవేట్ పాఠశాల ప్రారంభం

జనసైన్యం సిటి

బుగ్గారం: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి విద్యాసంస్థను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆధునిక సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, ఈ విద్యాసంస్థ ద్వారా మండల విద్యార్థులకు ఉత్తమ విద్య అందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

